


తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



# నకిలీ విత్తనాలు,ఎరువులను ఉక్కుపాదంతో అరికట్టాలి

- నకిలీ విత్తనాలు,ఎరువులను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలి
- నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేయాలి
- దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, మే 29,తరంగాలు:** నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, ఎస్పీలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా లో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి సంబంధించిన అంశాలపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ








2

## మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**వర్ధన్నపేట ప్రతినిధి,మే29,తరంగాలు:**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వద్దన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఘన స్వాగతం పలికారు.గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, వరంగల్ ఎయిర్ పోర్ట్ అంశాలపై ఎమ్మెల్యేలు, అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశానికి విచ్చేస్తున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని వర్ధన్నపేట క్యాంప్ కార్యాలయం నందు శాలువాతో కప్పి పుష్పగుచ్చం అందజేసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘన స్వాగతం పలికారు.

## సిపిని కలిసిన క్రైమ్స్ ఏసీపీ



**వరంగల్ ప్రతినిధి, మే 29,తరంగాలు** : వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ విభాగం నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన సదయ్య గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి మొక్కను అందజేశారు

## కవిత చెప్పింది నిజమే

### ఎంఎల్ఏ రాజాసింగ్



**హైదరాబాద్, మే 29,తరంగాలు** :బిఆర్ఎస్ పార్టీని బిజేపీలో విలీనం చేయాలని చూస్తున్నారని ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు నిజమేనని బిజేపీ ఎంఎల్ఏ రాజాసింగ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు రాజాసింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్ద ప్యాకేజి దొరికితే బిజెపి నాయకులు ఎప్పుడో పార్టీని బిఆర్ఎస్‌లో విలీనం చేసేవారంటూ కూడా ఆయన తన సొంత పార్టీపై సంచలన ఆరోపణ చేసారు. బిజెపి, బిఆర్ఎస్ కలిస్తే వచ్చే ఎన్నికల్లో బిజెపి అభ్యర్ధి పోటీ చేయాలంటే ఎక్కడి నుంచి పోటీ చేయాలో బిఆర్ఎస్ నాయకులే నిర్ణయిస్తారేమో అని ఆయన విమర్శించారు.గతంలో కూడా ఇలాంటి పరిణామాల వల్ల బిజేపీ నష్టపోయిందని రాజాసింగ్ వాపోయారు. ప్రతి ఎన్నికల్లో కొందరు బిజెపి నేతలు ఇతర పార్టీలతో కుమ్మక్కు కావడంతో పార్టీకి నష్టం కలిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి ఎందుకు రాలేకపోయిందో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎప్పుడో బిజెపి ప్రభుత్వం రావాలని, కాని, ఇతర పార్టీ నాయకులతో కుమ్మక్కు కావడం అందరికి తెలిసిన విషయమే అని వ్యాఖ్యానించారు.

# నకిలీ విత్తనాలు,ఎరువులను ఉక్కుపాదంతో అరికట్టాలి

**(మొదటి తరువాయి)** విత్తనాలు, నకిలీ ఎరువులను ఉక్కుపాదంతో అరికట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా విక్రయించకుండా నకిలీ ఎరువులు, విత్తనాలను అరికట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే పీడీ యాక్ట్ ను నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిలో ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. రాష్ట్రంలో అంచనాలకు మించి 160 శాతం ధాన్యం అధికంగా వచ్చిందన్నారు. దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో (ఖరీఫ్, రబీ రెండు సీజన్లో) తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం లో ఉందన్నారు. ధాన్యం అంశానికి సంబంధించిన తలెత్తుతున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముందస్తుగానే వర్షాలు పడుతుండడంతో ధాన్యం తడిసిందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 85శాతం ధాన్యము కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రజా ప్రతినిధులు, అధికారులకు మంత్రి అభినందనలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరగాలన్నారు. నిర్ణీత గడువుని నిర్ణయించి దాని ప్రకారం ఇల్లు నిర్మాణం పూర్తి కావాలన్నారు. జూన్ 6వ తేదీ నాటికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందజేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను సంబంధిత ఎమ్మెల్యేలకు కలెక్టర్లు అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారులకు ఏజ్ లిమిట్ లేదని పేర్కొన్నారు. అత్యంత నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ సంవత్సరంలో ఇల్లు నిర్మించుకోలేని లబ్ధిదారులు ఎవరైన ఉన్నట్లయితే వచ్చే ఏడాది వారు కట్టుకునే విధంగా కలెక్టర్లు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం సాయంత్రం నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాకు సంబంధించి తాను సంతకం చేసిన ఫైళ్లను వెంటనే ఆయా జిల్లాల కలెక్టర్లు మంజూరు పత్రాలను సంబంధిత ఎమ్మెల్యే లను అందజేయాలన్నారు. పేదోడి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుందన్నారు. గత పదేళ్లుగా ఇండ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కలెక్టర్లు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను ప్రభుత్వం అందిస్తుందని, రవాణా ఖర్చులు మాత్రం లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లాల కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారుల పేర్లతో కూడిన బఫర్ జాబితాను రూపొందించాలన్నారు. ఇచ్చిన ఆదేశాలను నిర్లక్ష్యం చేయొద్దని అధికారులకు ఆదేశించారు. మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. సాదా బైనామా విషయం కోర్టు లో ఉందని, కోర్టు సెలవులు పూర్తికాగానే ఈ విషయమై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ పూర్తయిందని, పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి జూన్ 2వ తేదీన గ్రామ పాలన అధికారులను నియమించబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాలన్నారు. రైతులు, భూములు ఉన్న వారిని ఇబ్బందులు పెట్టొద్దన్నారు. రైతులను ఇబ్బందులను పెడితే చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. . ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యమని పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీ నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించాలని, స్వీకరించిన దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించాల న్నారు. జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉదయం జిల్లా కేంద్రంలో కార్యక్రమం నిర్వహించాలని, అదే రోజు మధ్యాహ్నం నియోజకవర్గ కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయాలన్నారు.రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఎరువులు నియంత్రణకు ఏర్పాటుచేసిన కమిటీలో అధికారులతో పాటు రైతులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ కు విత్తనాలు ఎరువులు తరలకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ క్రియాశీలకంగా పనిచేస్తూ నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల ద్వారా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలకువలపై అవగాహన కల్పించాలన్నారు. అటవీ, రెవెన్యూ, ఎండోమెంట్ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.







**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ** రబీ సీజన్ లో జిల్లాలో 2 లక్షల మేట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, 187 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఒక లక్ష 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 11 వేల ఇందిరమ్మ ఇండ్లు వరంగల్ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 6853 ఇండ్లు మంజూరు చేసినట్లు, వాటికి ప్రొసీడింగ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 612 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో ఎంపికైన వర్ధన్నపేట మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు.

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ** హనుమకొండ జిల్లాలో 157 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. దాదాపుగా 40% ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇతర జిల్లాల నుండి కూడా జిల్లాకు ధాన్యం వచ్చిందన్నారు. ఇంకా దాదాపు పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందన్నారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 9070 ఇందిరమ్మ ఇండ్లు హనుమకొండ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 4310 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్బన్ ప్రాంతంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 933 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో నడికూడ మండలం ఎంపికైందని, ఆ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు.

ములుగు, మహబూబాబాద్, జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు ఆయా జిల్లాల్లో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతికి సంబంధించిన వివరాలను సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు.

**ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ** నకిలి విత్తనాలు ఎరువుల నియంత్రణపై డీఎస్పీ స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఉండాలన్నారు.

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ** నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగిందని పేర్కొన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు.

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ** నియోజకవర్గంలో 95% ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని అన్నారు. ఇతర జిల్లాల నుండి తన నియోజకవర్గంలోని మిల్లులకు ధాన్యం వస్తుందని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించి చర్యలు చేపట్టాలన్నారు.

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ** ట్రక్ షీట్ లు కొనుగోలు కేంద్రంలో ఇవ్వడం లేదన్నారు. ట్రక్ షీట్లు ఇప్పటికైనా అందించాలన్నారు. తొమ్మిది రైస్ మిల్లులలో అవకతవకలు జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అవకతవకలకు పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు చేపట్టాలన్నారు.

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ** ట్రక్ షీట్ సమస్య తన నియోజకవర్గంలోను ఉందని, రసీదులు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు.

**స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ** ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారుల పేర్ల జాబితాను కలెక్టర్ కు అందజేసినట్లు పేర్కొన్నారు. తన నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో దశాబ్దాలుగా నివాసాలు ఉంటున్న పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు లేవని, వారికి అర్హతలను పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లను అందజేయాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు సూచించారు.

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక రవాణా అందించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సాదా బైనామా అంశం పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని, ఎంతోమంది సాదా బైనామా ద్వారా న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్, టీఎస్ దివాకర, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ,

## రైతులకు నాణ్యమైన విద్యుత్

# అందించడమే లక్ష్యం

- ●నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు ఉండకూడదు
- ●నియోజకవర్గంలో సుమారు 35కోట్లతో సబ్ స్టేషన్లు నిర్మాణం
- ●10ఏళ్ళు అధికారంలో ఉండి అభివృద్ధిని పట్టించుకోని వారు 18నెలలలోనే హామీలు నెరవేర్చలేదని విమర్శలు చేస్తున్నారు
- ●వచ్చే 3ఏళ్లలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తాం
- ●సాగరం గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జఫర్ గడ్ ప్రతినిధి, మే 29,తరంగాలు :** రైతులకు, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలనే ఉదేశ్యంతో నియోజకవర్గంలో 33/11కేవి, 132/33 కేవి సబ్ స్టేషన్లు డివిజనల్ ఆఫీస్ నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.జఫర్ గడ్ మండలం సాగరం గ్రామంలో 2కోట్ల 29లక్షల వ్యయతో నిర్మించనున్న 33/11కేవి సబ్ స్టేషన్ నిర్మాణ శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని నాలుగు నెలలలో పూర్తి చేసి సాగరం గ్రామ ప్రజలకు దసరా కానుకగా సబ్ స్టేషన్ ను అందుబాటులోకి తీసుకువస్తానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు ఉండకూడదు, రైతులకు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడానికి విద్యుత్ శాఖ ద్వారా లో ఓల్టేజ్ సమస్యలు ఉన్న చోట సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. సాగరం సబ్ స్టేషన్ నిర్మాణం నాలుగు నెలల్లో పూర్తి చేసి దసరా కానుకగా ప్రజలకు అందిస్తానని హామీ ఇచ్చారు. సాగరం గ్రామానికి బీటి రోడ్డు నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉందని అతి త్వరలోనే గర్నెపల్లి, తిడుగు, సాగరం మీదుగా జఫర్ గడ్ రోడ్డు వరకు బీటి రోడ్డు మంజూరు చేస్తానాని తెలిపారు. అలాగే గ్రామంలో 30లక్షల అంతర్గత సిసి రోడ్లు మంజూరు చేస్తానని అన్నారు. గ్రామంలో 16ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే మరో 20ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగేతే నాకు చెప్పండని వారి సంగతి నేనుచూసుకుంటానని స్పష్టం చేశారు.రాష్ట్రంలో 10ఏళ్ళు అధికారంలో ఉండి అభివృద్ధిని పట్టించుకుని వారు, అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు, కుటుంబమే పరమావధిగా వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు సంపాదించిన వారు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18నెలలోనే ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే 3ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటుందని వెల్లడించారు. 5ఏళ్ళు పూర్తి అయ్యాక ప్రజలే నిర్ణయిస్తారని... మీరు ఎందుకు తొందరపడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉంచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకు గ్యాస్ సిలిండర్ అందిస్తుందని వెల్లడించారు. ఇంత గొప్ప పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై, కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, ఆశీర్వాదలు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమీటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలయ్య , విద్యుత్ శాఖ ఎస్ ఈ, డిఈ, ఎమ్మార్వో, ఎంపడివో ఇతర విద్యుత్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలి

**ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



**వరంగల్ ప్రతినిధి, మే 29,తరంగాలు** :ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు రూ. 26వేలు కనీస వేతనం చెల్లించాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 కోడ్లు రద్దుచేసి, 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలన్నారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కనీస వేతనం 26000 వేల రూపాయలు చెల్లించాలని , చాలా తక్కువ వేతనాలు చెల్లిస్తూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో కార్మిక, వర్గాలు చేపట్టిన అనేక పోరాటాల ఫలితంగా అందరికీ ఉపయోగపడే 44 కార్మిక చట్టాలను తొలగిస్తూ కార్పొరేట్ యాజమన్యాలకు ఉపయేగపడే 4, కోడ్లై కుదించడం వలన ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రెగ్యులర్ ఉద్యోగులకు బేసిక్ వేతనాన్ని ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఇవ్వాలని, హెల్త్ కార్డ్స్ ,హెల్త్ ఇన్సూరెన్స్ ఆరోగ్య పథకం (ఈ.హెచ్.ఎస్) అమలు చేయాలని, డిమాండ్ చేశారు. 09 జూలై 2025 న జరిగే సమ్మెలో భాగంగా హైదరాబాద్ ఇందిర పార్క్ మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని రామ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు.

### తెలంగాణ రాష్ట్రం తెచ్చిన కళాకారుల

## బ్రతుకులు దుర్భరం



**మహబూబాబాద్, మే.29, (తరంగాలు):** మహబూబాబాద్ జిల్లా అమరవీరుల స్తూపం దగ్గర ఇటీవల మృతి చెందిన నారాయణపేట జిల్లా గుడిమల్ మండలం భక్తమల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుని నట్టాల స్వప్న కు నివాళులు అర్పించిన తెలంగాణ మలిదశ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర నాయకుడు వంగాల అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం గోసి గొంగడి వేసుకొని కాలికి గజ్జ కట్టుకొని సంకన డప్పులు వేసుకొని ఊరు ఊరు తిరిగి పాటలు పాడే ఆటలాడి తెలంగాణ ప్రజలకు చేతను నింపి తెలంగాణ వస్తే మన బతుకులు బాగుంటాయని నిధులు నియామకాలు మనకే ఉంటాయని ఆరోజు ప్రతి ఒక్క ధూమ్ దమ్ము ప్రోగ్రాంల లో పాడటం మాట్లాడడం జరిగింది కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చినంక కళాకారుల బతుకు దుర్భరంగం మారినై కళాకారులకు ఉండడానికి ఇల్లులు లేని పరిస్థితుల్లో ఈరోజు ఉన్నరు కావున తక్షణమే కళాకారులకు 2000 జాబ్స్ అలాగే వృద్ధ కళ కారులకు 25 వేలపించిని డబల్ బెడ్ రూమ్ ఇల్లులు హెల్త్ కార్డులు బస్సు ఫ్రీ రాజుయువశక్తి పథకం కింద అరులైన కళాకారులకు ఇవ్వాల్సిందిగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వేర్పుల శ్రీనివాస్ నూనె శ్రీనివాసు పులి శ్రావణి గుర్రాల చింటూ చంద్రయ్య తదితరు లు కళాకారులు పాల్గొన్నారు.

### కల్వకుర్తి పట్టణ అభివృద్ధి లక్ష్యంగా

## అభివృద్ధి పనులు

**మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్**



**కల్వకుర్తి మే 29 తరంగాలు ప్రతినిది:** కల్వకుర్తి మున్సిపాలిటీలోని 11వ వార్డులోని కేశవ నగర్, 10వ వార్డులోని గుడిసెల కాలనీలలో గురువారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి లు పర్యటించారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఆయా కాలనీలలో విద్యుత్ స్థంబాలు, నూతన వైరింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాని యాదవ్, జమ్ముల శ్రీకాంత్, పాండు రంగా రెడ్డి, సుభాని, పడకంటి వెంకటేష్, శేఖర్, శివ తదితరులు ఉన్నారులి

## విద్యుత్ షాక్ తో 8 గేదలు మృతి

**మహబూబాబాద్, ఇనుగుర్తి,మే 29, (తరంగా):** మహబూబాద్ జిల్లా, ఇనుగుర్తి మండలం, చిన్న ముప్పారం గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే విద్యుత్ షాక్ తో 8 గేదెలు మృతి.వర్ష ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు మూడు రోజులైనా మరమ్మత్తులు చేయక పోవడం తో విద్యుత్ షాక్,నిర్లక్ష్యంగా వ్యవరించిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలంటూ రైతుల డిమాండ్ చేశారు.



# పేద ప్రజలకు వరం సీఎంఆర్ఎఫ్

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం
పార్టీలకు అతీతంగా అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం
ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హన్మకొండ ప్రతినిధి, మే 29,తరంగాలు :**సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక వరంగా మారిందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.**గురువారం** హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు హసన్పర్తి ప్రాంతానికి చెందిన జీర సదానందం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వచ్చిన 1,36,000 చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నట్టుగా ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ అమృత పథకం ప్రారంభం

ఇందిరమ్మ అమృతం పథకాన్ని రాష్ట్ర మంత్రి సీతక్క తో కలిసి ప్రారంభించిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.





**మహబూబాబాద్,మే 29, (తరంగాలు)** కొత్తగూడెం క్లబ్ నందు ఆడపిల్లలకు శక్తినిద్దాం ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ధన సరి సీతక్క తో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ : గురువారం ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి వేస్ట్ నుండి బెస్ట్ రూపొందించిన కళాకృతులను చూసి అభినందించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు పభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను

# సకాలంలో పూర్తి చేయాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు







**వరంగల్ ప్రతినిధి,మే 29,తరంగాలు:** వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సూచించారు.

గురువారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన జిల్లాలోని పల్లెదవ ఖానా డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా సమయపాలన పాటించి విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. సమయభావము పాటించని సిబ్బంది పైన సీసీఎల్ ప్రకారం చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు.డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఇండికేటర్ ను అప్డేట్ చేయాలని మాతా శిశు సంరక్షణలో వ్యాధి నిరోధక టీకాలను అందరికీ అందించాలని తెలిపారు.డాక్టర్ అర్చన మాట్లాడుతూ మాతాశిశు సంరక్షణకు ప్రతి గర్భిణీ ని నమోదు చేసి వారికి అందించవలసిన సేవలు సమయపాలనతో అందించాలని ,ప్రభుత్వ హాస్పిటల్లో ప్రసవాలు జరిగేటట్లు చూడాలన్నారు.డాక్టర్ ఆచార్య మాట్లాడుతూ ఇన్సెంటిఫైడ్ టీబీ క్యాంపియన్ జరుగుతున్నది ఇందుకోసం ముందుగా అన్ని గ్రామాలలో 60 సంవత్సరాలు పైబడిన వారు డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు, పొగ తాగే వారు ,మద్యం సేవించేవారు, గత ఐదు సంవత్సరాల టీబి వ్యాధిగ్రస్తులను మరియు వారి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి వారికీ టీబి పరీక్షలు నిర్వహించాలని టిబి పాజిటివ్ ఉన్నవారికి వెంటనే ట్రీట్మెంట్ మొదలు పెట్టాలన్నారు.జిల్లా ఎయిడ్స్ మేనేజర్ స్వప్న మాదిరి మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలో మొబైల్ ఎల్ఈడి వ్యాన్ ద్వారా హెచ్ఐవి, ఎస్టిఐ సంపూర్ణ సమరక్షణ కేంద్రాల ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల డాక్టర్లు అందరూ ప్రతి గర్భవతికి పరీక్షలు చేసి మొదటి మూడు నెలలలోనే వారి కి హెచ్ఐవి ఉన్నది లేనిది నోటిపై చేయాలని తెలిపారు.ఎవరైనా పాజిటివ్ వచ్చినట్లయితే వారికి తగిన చికిత్సలు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రకాష్ డి ఐ ఓ వరంగల్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, జిల్లాలోని అన్ని పల్లెదావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్,ఎయిడ్స్ మేనేజర్ స్వప్న మాదిరి, డిఎండీవో కమలాకర్, హెచ్ఈఓ శ్రీనివాస్, సంపూర్ణ సంరక్షణ కేంద్ర సిబ్బంది , సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డివి నాయక్ అకాడమీ యాజమాన్యంపై

# క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

విద్యార్థి కార్తీక్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి
ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు
ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి కార్తిక్ డెడ్ బాడీ ఉన్న మార్చురీ ముందు ధర్నా



**మహబూబాబాద్, మే. 29, (తరంగాలు):**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డి వి నాయక్ అకాడమీ నిర్లక్ష్యం కారణంగా మరణించిన కార్తీక్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్తీక్ మృతదేహం ఉన్న మార్చురీ ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి వి నాయక్ అకాడమీ విద్యార్థులకు సరైన జాగ్రత్తలు తీసుకోకుండా ఉండడం వల్లే కార్తీక్ విద్యుత్ షాక్ తో మరణించాడని మండిపడ్డారు.. పేద విద్యార్థుల దగ్గర నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ సరైన జాగ్రత్తలు తీసుకోకుండా విద్యుత్ మెయిన్ లైన్ పక్కనే అకాడమీ ఏర్పాటు చేసిందని తెలియజేశారు విద్యార్థి మృతి చెందగానే పారిపోయిన డివి నాయక్ డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఇలా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డివి నాయక్ అకాడమీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సింహాద్రి,జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త, పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్ జిల్లా నాయకులు మురళి శరత్ మహేష్ వినోద్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిఎస్‌ను కలిసిన మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి



**మహబూబాబాద్, కేసముద్రం,మే. 29, ( తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.రామకృష్ణారావును గురువారం నారాయణపురం గ్రామ మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో మండలాల విలీనంలో భాగంగా నారాయణపురం గ్రామాన్ని నెల్లికుదురు మండలం నుండి కేసముద్రం మండలంలో విలీనం చేయడం జరిగిందని,అనంతరం తమ గ్రామ రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని,గత ఎనిమిది సంవత్సరాల నుండి గ్రామ రైతులకు రైతుబంధు రైతు భీమా పంట రుణాలు లేక తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, మా గ్రామంలోని 43 సర్వే నెంబర్లలో 1,827 ఎకరాలకు గాను ఇటీవల రెవెన్యూ అధికారులు సర్వే చేశారని 1,633 ఎకరాలు రైతులు ఖాస్తులో ఉన్నారని మిగతా 194 ఎకరాలు ప్రభుత్వ పాఠశాలలు చెరువులు రోడ్లు ఉన్నవని ఎంజాయ్మెంట్ నివేదిక ప్రకారము జూన్ 2 నుండి ప్రారంభం కానున్న భూభారతి నూతన చట్టంలో తమ గ్రామ రైతులకు ప్రత్యేక అవకాశం కల్పించి నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు .ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర సిఎస్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి సిద్ధం

## బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు



**మహబూబాబాద్, కేసముద్రం, మే. 29, (తరంగాలు):** మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బూతు స్థాయిలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను తుంగలో తొక్కిందన్నారు. గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. గ్రామాల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు నరేంద్ర మోడీ నాయకత్వం వైపు చూస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీ పటిష్టంగా ఉందని అన్నారు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయిలో బూతు స్థాయిలో ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు క్యాచ్యువల్ శ్యాంసుందర్ శర్మ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, చిల్వూర్ వెంకన్న, నాయిని ధర్మారెడ్డి,పార్లమెంట్ కో కన్వీనర్ సింగారం సతీష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పొదిళ్ల నరసింహారెడ్డి, గడ్డం అశోక్, తుంపిల శ్రీనివాస్, తాడ పూర్ణచందర్ రెడ్డి,యనమల సందీప్, సారెడ్డి రాణి రెడ్డి, పల్లె సందీప్, కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్, ప్రధాన కార్యదర్శిలు నాగేశ్వర చారి బోనగిరి ఉపేందర్ కొండపల్లి మహేందర్ రెడ్డి,గాంధీ వెంకట్ రెడ్డి మలిశెట్టి మధు వివిధ మండలాల అధ్యక్షులు, సంరచన ప్రబారీలు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వెదురు చెట్ల బహిరంగ వేలం

## ఉద్యానవన అధికారిణి అపర్ణ..



**పాలేరుఆర్సీ,29మే(తరంగాలు):** కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామంలోని ప్రభుత్వ ఉద్యానవన నర్సరీలో ఉన్న సుమారు 300ల వెదురు చెట్ల కలపను సీల్డ్ టెండర్, బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు పాలేరు డివిజన్ ఉద్యానవన అధికారిణి అపర్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సంర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 2న ఖమ్మంజిల్లా ఉద్యానవన అధికారి సమక్షంలో ఈ వేలం మధ్యాహ్నం చేగొమ్మ నర్సరీ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు నిబంధనలకు లోబడి పాటకు ముందుగా రూ.5వేలు డిపాజిట్ చేయాలని కోరారు. తమ బిడ్ బహిరంగ వేలము ద్వారా తెలియజేయాలని తెలిపారు. వేలములో ఎక్కువ మొత్తం బిడ్ (పైకం) పాడిన వారికే కౌలు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. వేలంలో నెగ్గిన వారు పాటలో మొత్తం సొమ్ములో సగం వెంటనే చెల్లించాలని, చెల్లించని పాట రద్దు చేసి, తరువాతి పాటదారునికి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. మొదటి వ్యక్తికి డిపాజిట్ తిరిగి చెల్లించబడదన్నారు. పాట పూర్తి సొమ్మును ఖరారు చేసిన తేదీనాటికి చెల్లించిన తర్వాత మాత్రమే చెట్లను నరికేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పైన తెలిపిన నియమ, నిబంధనలన్నీ ప్రభుత్వం ప్రకటించిన ప్రకారమే నిర్వహించబడుతుందని అపర్ణ తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి




**మహబూబాబాద్,కేసముద్రం,మే.29, (తరంగాలు):** కేసముద్రం మండలం పిక్ల తండా గ్రామానికి చెందిన ఎమ్మెల్యే, వీఆర్వో గూగులోత్ నరేష్, తల్లి గూగులోత్ బీక్కీ, ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పుష్పగుచ్చం సమర్పించి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరమర్శించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,వారితోపాటు కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పిసిసి సభ్యులు దశ్రు నాయక్,మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బండారు దయాకర్,మాజీ ఉపసర్పంచ్ వెంకన్న,తరాల సుధాకర్,దిలీప్,గ్రామ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మురళీ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం

## సీఎం రేవంత్ రెడ్డి,కి కృతజ్ఞతలు తెలుపుతూ..యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్

**మహబూబాబాద్,మే. 29, తరంగాలు:** మహబూబాబాద్ నియోజకవర్గానికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించినందుకు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుఅజ్మీరా సురేష్ నాయక్,ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే



మురళీ నాయక్, చిత్రపటానికిపాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలోయువజన కాగ్రెస్ పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్, యువజన కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, పార్టీ శ్రేణులుపాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మురళి నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**మహబూబాబాద్,మే. 29, (తరంగాలు):** హైదరాబాదులోని కర్మన్ గట్ హనుమాన్ దేవస్థానంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ తమ కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానుకోటలో ఎమ్మెల్యేగా గెలిచి మురళి నాయక్ అభివృద్ధి చేస్తున్నారని మంత్రి పదవి ఇస్తే మానుకోటను ఇంకా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గిరిజన జిల్లాను ముందంజలో ఉంచుతాడని తెలిపారు.



# మే 31న జర్నలిస్టుల చలో హైదరాబాద్

**ఖమ్మం జిల్లా బ్యూరో:మే29 (తరంగాలు)**:ఈనెల 31న హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ లో జరిగే టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్ ) 25 ఏళ్ల రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జే ఎఫ్ ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు.టియుడబ్ల్యూ జే (టి జే ఎఫ్ ) జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గురువారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జర్నలిస్టుల కృషి మరువలేని దాన్ని, జర్నలిస్ట్ యూనియన్ గా ఆవిర్భవించి 25 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలను హైదరాబాద్ లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టు లో పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.



**రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయండి**
**జర్నలిస్టులకు ఆకుతోట ఆదినారాయణ,చిర్రా రవి పిలుపు**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం పనిచేస్తుందని, అందులో భాగంగా పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జే ఎఫ్ ) జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, శ్రీధర్ శర్మ,మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి క్రిషా అశోక్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు,నాయకులు పోన్నె బోయిన పానకాలరావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, మోహన్ ,సాయి, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణిని

# వెంటనే సస్పెండ్ చేయాలి

**ఖమ్మం ప్రతినిధి, మే 29,తరంగాలు** :పిల్లల చేత పనులు చేయించి టాయిలెట్స్ క్లీన్ చేపించటం చాలా అవమానకరం కాబట్టి ఆమెని వెంటనే తొలగించి ఎస్సీ గురుకులాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ తరుపున డిమాండ్ చేశారు.గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే మార్చాలి లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తావని టి ఎస్ ఎస్ ఏ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి దళితుల్ని అవమానపరిచిన తీరు చాలా అవమానం దళిత పిల్లలు వారు ఏమైనా రాజ సింహాసనం నుంచి వచ్చారా వారేమైనా రాజుల అన్నట్టు వెటకారంగా మాట్లాడిన సెక్రటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలి.ఈ దేశంలో వేల సంవత్సరాల నుంచి అన్నిటికీ అవమానాలకు బాధలను భరిస్తూ ఈ దేశంలో మాత్మ జ్యోతిబాపూలే దగ్గర నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కూడా అవమానాలు ఎదురుకున్నారు.ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగం వల్ల ఈరోజు అట్టడుగు బడుగు బలహీన వర్గాలు చదువులు ఆటల్లో ఉద్యోగాల్లో వస్తుంటే అది చూసి ఓర్వలేక ఒక ఎస్ అధికారి అలుగు వర్షిణిప్రవర్తన యావత్ దళిత జాతిని అవమానపరిచే విధంగా ఉన్నది గురు కులాలకు వచ్చే పిల్లలు ఏమైనా రాజభవనం నుండి వస్తున్నారా? ఏమైనా సింహాసనం నుండి వస్తున్నారా వారు వచ్చేది పూరి గుడిసెలనుంచే కాబట్టి వారు వచ్చి వారి పనులు వారు చేసుకొని చదువుకోవాలి అనడం చాలా అవమానం ఇలాంటి అవమానకరమైన మాటలు మాట్లాడే




సెక్రెటరీ మా గురుకులాలకు అవసరం లేదు. వెంటనే ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.ఎందుకంటే రాబోయే రోజుల్లో ఇంకా ఆమె దళితుల పట్ల దళిత విద్యార్థి విద్యార్థి విద్యార్థుల పట్ల ఎలాంటి పనులు చేపిస్తాదో కూడా ఆమె యొక్క ఉద్దేశం అర్థం అవుతుంది కాబట్టి ఇప్పటికైనా మంత్రివర్గంలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు స్పీకర్ గడ్డం ప్రసాద్ మరియు ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ వివేక్ వెంకటస్వామి లాంటి వారు వెంటనే ప్రభుత్వం తీరుపై స్పందించి గురుకులాలను కాపాడి దళిత విద్యార్థులకు అన్యాయం జరగకుండా ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని వింత ప్రవర్తన యావత్ దళిత జాతికి నష్టం జరుగుతుంది కాబట్టి ఆమెని వెంటనే గురుకుల నుంచి తొలగించి దళిత బడుగు బలహీనా వర్గల కు నాయ్యం చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.ఎందుకంటే ఇలాంటి అధికారుల వల్ల విద్యార్థిని,విద్యార్థులు చదవలేక అటు అవమానాలు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.కాబట్టి ఇలాంటి అధికారులును వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేసి గురుకులాలకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.అలుగు వర్షిణి కి డ్రైవర్ ఎందుకు ఇంట్లో వంట వాళ్ళు ఎందుకు? ఆమె పనులు ఆమె చేసుకుంటే చాలా బాగుంటది మరి తను ఒక ఆఫీసర్ గా ఉండి కూడా అన్ని అనుభవిస్తూ రాజభాగాలు అనుభవిస్తూ దళితుల పట్ల వివక్షపూరితంగా మాట్లాడటం అనేది సబాబు కాదు కాబట్టి ఇలాంటి అధికారి గురుకులాలకు సెక్రటరీగా ఉండరాదు ఆమెను వెంటనే సస్పెండ్ చేసి ప్రభుత్వం తెలంగాణ గురుకులాలు కాపాడాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉద్యమాల్ని ఉధృతం చేయాల్సి వస్తుందని తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర నేతలు కూరెళ్ళ మహేష్ కుమార్ ,దామల సత్యనారాయణ ,ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఇంటిగ్రేటెడ్ గురుకులం మంజూరు

# చేయడం హర్షణీయం

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్**



**తొర్రూరు, మే 29,తరంగాలు:**పాలకుర్తి నియోజకవర్గానికి ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని మంజూరు చేయడం హర్షినీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు.పాలకుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలను ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద బిడ్డలకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వంలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నియోజకవర్గ అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డిలు 18 నెలల కాలంలోనే వందల కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేకల కుమార్,చెవిటి సధాకర్,పింగిలి ఉష,బూర్గుల ప్రశాంతి, బిక్షం గౌడ్,దొంగరి శంకర్,నల్లపు రాజు, వెన్నెం సోమిరెడ్డి,సహదేవ్,ఇమ్మడి శ్రీనివాస్,రాజేష్ యాదవ్,ప్రవీణ్ యాదవ్,రమేష్ నాయక్,మహేష్ యాదవ్, బానోత్ సాగర్, గిరిధర్,వెలుగు మహేశ్వరి,తాటికాయల రాణి, అనిత,నల్ల మాస మహేష్,చిదిరాల రవి, వెంకటయ్య, అభిరామ్,రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను కలిసిన

# మాల్దీవుల ప్రతినిధుల బృందం



**వరంగల్ జిల్లామే 29,తరంగాలు:** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం మాల్దీవుల 30 మందితో కూడిన బృందం జిల్లాలో అమలు అవుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అడిట్,అభివృద్ధి కార్యకలాపాల తీరును క్షేత్రస్థాయిలో అధ్యయనానికి అకౌంట్స్ ఆఫీసర్లు ఆడిటర్లు, నగర కౌన్సిలర్లు ఆటోలు కౌన్సిలర్లు అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం వరంగల్ జిల్లా లోని జడ్పీ డి కార్యాలయం, డి ఆర్ డి ఓ కార్యాలయం మరియు గీసుకొండ, గీసుకొండ మండలంలోని మరియాపురం, వర్ధన్నపేట మండలాలను మూడు రోజులపాటు సందర్శించి గురువారం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను కలిసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రామ్ రెడ్డి,డి ఆర్ డి ఓ డి కౌసల్య దేవి,డిపిఓ కల్పన, డిప్యూటీ జెడ్పి సీఈవో వసుమతి,తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం







**వర్ధన్నపేట ప్రతినిధి, మే 29,తరంగాలు** :వర్ధన్నపేట నియోజకవర్గనికి ఇంటి గ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సందర్భంగా, సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు చిత్రపటాలకు వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. గురువారంవర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో వర్ధన్నపేట పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.అనంతరం పట్టణ అధ్యక్షులు మైస సురేష్, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య మాట్లాడుతూవర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్లతో అత్యధిక సదుపాయాలతో కూడిన స్కూలును మన కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడం గర్వకారణం అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధించడం ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కృషికి నిదర్శనం అన్నారు. అత్యధిక వసతులతో కూడిన ఈ ప్రాజెక్టు మన నియోజకవర్గానికి రావడం హర్షనీయం అన్నారు. ఈ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి బంగారు భవిష్యత్తు ప్రణాళికను రూపొందించడంతోపాటు విద్యాభివృద్ధికి, తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. చదువుకుంటేనే భవిష్యత్తులో ప్రతిది మనం సాధించుకోగలుగుతాం అన్నారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి నిరుపేద కుటుంబానికి అందించడంలో ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మరుపట్ల సాయికుమార్,మాజీ కౌన్సిలర్లు,సమ్మెట సుధీర్,భూక్య శ్రీలత, కొత్తపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ అఫ్సర్,అన్వర్,గంగన్న,మాలతీ రెడ్డి,నాను నాయక్,అల్లమనేని కమలాకర్ రావు,గుజ్జ రవీందర్ రెడ్డి,చీటూరి రాజు,అక్బర్,దుబ్బాక శివ,కొండేటి సుధాకర్,కందిక ఎల్లస్వామి.ఐత సుధాకర్,బెజ్జం పాపారావు,వికె శ్రీనివాస్,ఎర్ర శ్రీకాంత్,శివరాత్రి వెంకట్ నర్సు,భూమ శ్రీకాంత్,లింగం రజిత రెడ్డి,పాక సుజాత,ఎర్రగోళ్ళ జగన్,ఆరెల్లి ప్రభాకర్,గోధుమల విక్రమ్,షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



**వర్ధన్నపేట ప్రతినిధి,మే29,తరంగాలు:** భారతదేశానికి వెన్ను ఎముకలా నిలుస్తున్న రైతుల అభివృద్ధి ధ్యేయంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పడానికి 16 రకాల పంటల మద్దతు ధర పెంచడమే నిదర్శనంగా నిలుస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి తెలిపారు, 2014లో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారం వచ్చిన తర్వాత దాదాపు అన్ని రకాల పంటలపై మద్దతు ధరను పెంచుతూ రైతులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ రైతులకు కావలసిన ఎరువులను సబ్సిడీ ద్వారా అందిస్తూ ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం ద్వారా ప్రతి సంవత్సరానికి 6000 రూపాయలు రైతులకు అందిస్తూ వ్యవసాయని ప్రోత్సహించడమే ధ్యేయంగా పెట్టుకున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రకాలుగా రైతులను ప్రోత్సహిస్తూ దాదాపుగా అన్ని పంటల మద్దతు ధరను రెండింతలు చేస్తూ రైతుల ప్రయోజనం కోసం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తూ కూలి రైతుల బీమా కోసం లేబర్ బీమా కార్డులను అందిస్తూ రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటూ వారి కేటాయించిన రుణాలను మాఫీ చేయడం కోసం కూడా 18 వేల కోట్లను కేటాయించి దేశంలోనే వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆ విధంగా అందరికీ సహాయ సహకారాలు అందించడానికి ఎరువుల మీద సబ్సిడీ అందించడానికి నానో యూరియా నానో డి ఏ పి తీసుకువచ్చి రైతులకు మరింత మేలు చేయడం కోసం ఎన్నో విధాలుగా ప్రయత్నం చేస్తుందని ఈ విధంగానైనా రైతులు వ్యవసాయం కొనసాగించి తమ కష్టాలను తీర్చుకొని ఎంతో కొంత అయినా రైతులు తమ వృత్తిని కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని సహాయ సహకారాలు అందిస్తుందని కేంద్ర ప్రభుత్వం ద్వారా లభించే అన్ని సబ్సిడీ విధానాల కోసం గ్రామాల్లో కిసాన్ విశిష్టత కార్డుల కోసం గ్రామ వ్యవసాయ అధికారుల వద్ద తమ వివరాలు నమోదు చేసుకోవాలని కూడా మహేందర్ రెడ్డి తెలిపారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# 401వ రోజు అన్నదానం



**వరంగల్ ప్రతినిధి, మే 29,తరంగాలు** :యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కు చెందిన మిట్టపల్లి గోవింద్ – ఝాన్సీ దంపతుల కుమారుడు " రిత్విక్ చంద్ర " పుట్టినరోజు సందర్భంగా మిట్టపల్లి గోవింద్ – ఝాన్సీ దంపతుల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండ లోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోనీ వృద్ధులకు 401వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి గోవింద్ – ఝాన్సీ, రిత్విక్ చంద్ర, వర్శిని, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

# చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి, మే 29,తరంగాలు:**

బాధిత కుటుంబాలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి హార్దిక సహాయం అందజేసి అండగా నిలిచారు. రాయపర్తి మండలం మైలారం గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు, ముదిరాజ్ సంఘము ప్రధాన కార్యదర్శి బోయిని చిన్న కుమార్ తండ్రి బోయిని కొమురయ్య ఇటీవల అనారోగ్యలతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత దుప్పటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన చిర్ర సాయిలు, ఎండి చెత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు లిఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, గబ్బేట కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, గాడిపెల్లి రాములు, బాధ రవి, బోయిని పెద్దులు, చిర్ర దర్గయ్య, తాటికాయల ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.